కథ

# ఆపరేషన్ గాలి

దోనె నాగేశ్వరరావు

ప్రపంచంలో నరసింహం లాంటి మనిషి మరొకడుంటాడంటే ఓ పట్టాన నమ్మలేం. “అహంకారాన్ని, అత్యాశనీ సమపాళ్ళలో సంయోగం చేసి మూర్ఖత్వంలో ముంచి ముద్దచేసి మనిషిబొమ్మగా మలిచాడేమో ఆ బ్రహ్మ” నిపిస్తుంది అతని చూస్తే.

తులసి వనంలో గంజాయి మొక్కలాగా ఓ మంచి కుటుంబంలో చెడపుట్టాడు. తేలు పుడుతూనే తల్లి పొట్టను చీల్చుకుని పుట్టుకొచ్చినట్టు నరసింహం పుడుతూండగానే తల్లి చనిపోయింది.



పెద్దలు సంపాదించింది అంతో ఇంతో వుంది. అందుచేత ఆకలిబాధా, ఆర్థికబాధా తెలియకుండా పెరిగాడు. తల్లిలేని పిల్లవాడని తండ్రి గారాబంగా పెంచాడు. తండ్రి పెంచిన మమకారం అతనిలో అహంకారం పెంచింది. సంస్కారం ఛాయలే లేకుండా చేసింది ''నరసింహం'' అనే పేరును ఏ ముహూర్తాన పెట్టారోగాని నిజంగానే అతను మానవాకారంలోవున్న మృగంలా తయారయ్యాడు.

తండ్రిగారి బలవంతం మీద బడిని పావనం చేశాడుగాని అక్షరం ముక్కలు అంతగా అతుక్కున్న పాపానపోలేదు.

పడిలేచే కెరటంలా పడిపడీ చదివితే పదోతర గతికి చేరేసరికి పంతులుగారి కంటే బెత్తెడు ఎత్తుగా ఎదిగాడు. తనకంటే చిన్నచిన్న పిల్లలు వచ్చి క్లాసులో తన పక్కన కూర్చుంటుంటే, ''వేలెడంత లేని వెధవల పక్కన నేను కూర్చోను'' పొమ్మని బడిబాటకి టాటా చెప్పేసి చదువును సంతబాట పట్టించాడు.

కొట్టారు. అయినా అతనిలో మార్పు రాలేదు. ''సిగ్గును జయించినవాడు విశ్వవిజేత'' అన్నట్టు కాలరు ఎగరేసి మరీ బతికేస్తున్నాడు. ''మొండివాడు రాజుకంటే బలవంతుడు'' అన్నట్టు ప్రవర్తిస్తున్నాడు.

ఓ రోజు బజార్లో నడిచివెళుతున్న ఒకమ్మా యిని చూసి ఆమె వెనకనే అతని జులాయి మూకతో నడుస్తూ ''ఎవ్వత్తిరా అదీ? వాస్తు వండ ర్ ఫుల్‌గా వుందికదూ? నాకు మాత్రం పిచ్చిపి చ్చిగా నచ్చేసిందిరా. అది 'ఊ' అంటే నా ఆస్థంతా దాని పాదాలముందు ధారపోస్తారా!'' అన్నాడు. పక్కవాళ్ళు పకపకా నవ్వేశారు.

పైన తథాస్తు దేవతలు దీవిస్తారనీ, ఆ పిచ్చి వాగుడుకి మూల్యం చెల్లించాలనీ ఆ క్షణంలో అత నికీ మిత్రబృందానికీ తెలియదు.

ఆ ముందు వెళ్ళే అమ్మాయి భర్త నరసింహం వాళ్ళ వెనకనే నడుస్తూ వాళ్ళ మాటలు విన్నాడు. జాగ్రత్తగా నరసింహంని గుర్తు పెట్టుకుని తల వంచుకుని వెళ్ళిపోయాడు. అతన్ని వీళ్ళెవెరూ

అంతెందుకు ఇంతమంది వుండగా ప్రత్యేకంగా నీకే ఎందుకు నమస్కారం చేశాను? అదేనన్నా అదే రాజకళ. దానికి తోడు నాయకత్వ లక్షణాలు కూడా కొట్టొచ్చినట్టు కనబడుతున్నయ్''

''ఒర్నీ! భలేవాడివయ్యా ఇదిగో ఈ చెత్త గాళ్ళు ఇంతమంది వున్నారుగానీ ఈ విషయం ఎవడూ చెప్పలేదు'' అంటూ నరసింహం విసుక్కున్నాడు. దాంతో మిత్రబృందం ఒక్కొక్కరే జారుకున్నారు

''అదిగో చూశావాన్నా! నీ చుట్టూ తిరుగుతు న్నవాళ్ళు అసూయపడి ఎలా వెళ్ళిపోయారో?'' అంటూ గాలి మరో బాణం సంధించాడు.

''వీళ్ళా! ఉత్త యధవలయ్యా! ఏదో నాకు భయపడి నన్ను కాకాపడుతూ నా చుట్టూ చేరుతు న్నారుగానీ, నిజంగా మన లెవెల్ చూస్తే వాళ్ళకి అసూయే'' అంటూ సొంత డబ్బా వాయించుకు న్నాడు నరసింహం.

అదిచాలు అల్లుకుపోవటానికి గాలికి. అదే అదనుగా ''ఆపరేషన్ గాలి'' అనే కార్యక్రమానికి

పడిలేచే కెరటంలా పడిపడీ చదివితే పదోతరగతికి చేరేసరికి పంతులుగారి కంటే బెత్తెడు ఎత్తుగా ఎదిగాడు. తన కంటే చిన్నచిన్న పిల్లలు వచ్చి క్లాసులో తన పక్కన కూర్చుంటుంటే, ''వేలెడంత లేని వెధవల పక్కన నేను కూర్చోను'' పొమ్మని బడిబాటకి టాటా చెప్పేసి చదువును సంతబాట పట్టించాడు.

''భారీగా తినటం, బలాదూరు తిరగటం'' అనే కార్యక్రమంలో త్రికరణ శుద్ధిగా ఇమిడి పోయాడు.

నిజానికి ఎలిమెంటరీ స్కూలుకెళ్ళే రోజులు నుండే ''ఈవ్ టీజింగ్'' మీద అధ్యయనం ప్రారం భించాడు. దగుల్బాజీ తనంలో డాక్టరేటూ, పేకాట మీద పేటెంటు హక్కులూ పొందాడు.

పోకిరీ మూకలతో పొత్తులూ, జులాయి బాబులతో జూదాలతో, బోరు కొట్టినప్పుడు బారె కెళ్ళటంతో అతను అన్నివేళలా బిజీబిజీ. అసభ్య కార్యక్రమాలకి అతనే అడ్రసయ్యాడు.

అతని ఆగడాల పర్వం అంబరాన్ని చుంబించే దశకు చేరుకోవటం తట్టుకునే శక్తి తనకు లేద న్నట్టు అని తండ్రిగారు బాల్చీ తన్నేశారు.

తల్లీ తండ్రీ లేనివాడయ్యాడని అతని వితంతు మేనత్త జాలిపడి, తన ఏకైక పుత్రికా రత్నాన్నిచ్చి పెళ్ళిచేసి, తనూ వచ్చి ''అల్లుడరికం'' వుంటోంది.

అసలే కోతి, ఆపైన కల్లుతాగింది, నిప్పు తొక్కింది అన్నట్టుగా నరసింహం అసలే అవలక్ష ణాల పుట్ట. ఆపైన అత్తింటివారి ఆస్థికూడా తోడవ టంతో అగ్నిలో ఆజ్యం పోసినట్టు ''ఆస్థిపరుడ్ని'' అంటూ మరీ పిచ్చిపిచ్చిగా రెచ్చిపోయాడు.

అందంగా వున్న ఆడవాళ్ళు అతనికి కనిపిస్తే చాలు వయసుతో నిమిత్తం లేకుండా వాళ్ళని ఎగా దిగా చూడటం, అసభ్యంగా మాట్లాడటం, అవ మానించి ఆనందించటం వగైరా హాబీలూ పెట్టు కున్నాడు.

విసిగిపోయిన వాళ్ళు కొందరు తిట్టారు.

గమనించే అవకాశమే లేదు.

ఆ మరునాడు ఆ అమ్మాయి భర్త పగబట్టిన పాములా నరసింహంని వెదుక్కుంటూ వచ్చాడు. బజార్లోనే కనిపించాడు నరసింహం.

''అన్నా నమస్తే'' అని పలకరించాడతను.

అతన్ని పట్టిపట్టి చూస్తూ ''ఎవర్నువ్వు?'' అన్నాడు నరసింహం. పక్కవాళ్ళూ ఆసక్తిగా చూస్తున్నారు.

''పట్నం నుంచి ఈ వూళ్ళో మా చుట్టాలింటికి వచ్చాన్లే అన్నా! నా పేరు గాలి బాబూరావు, కానీ అందరూ ముద్దుపేరుతో ''గాలీ'' అని పిలుస్తారులే''

''ఇందంతా నాకెందుకు? నాతో నీకేం పని?'' అన్నాడు నరసింహం.

''ప్రత్యేకంగా పనంటూ ఏమీ లేదుగానన్నా ఎందుకో పలకరించాలన్న ఊపొచ్చేసింది, దాన్ని ఆపుకోలేక పలకరించేశా'' అంటూ చిరునవ్వులు చిందించాడు.

''ఒర్నీ! అసలంత ఊపెందుకొచ్చిందో?''

''అన్నా! నీ మొహం నవ్వు ఎప్పుడన్నా అద్దంలో చూసుకున్నావా?''

''ఏం? అంత ఛండాలంగా వుంటదా?''

''ఛ ఛ! ఎంతమాట నువ్వు భలే జోకులు పేలుస్తావన్నా! నిజం చెప్పాలంటే నీ మొహంలో ఒక స్పష్టమైన రాజకళ వుందన్నా. నువ్వు దాన్ని గమనించావో లేదోనని అలా అడిగాను''

''గాలీ, గాలికొడుతున్నావా?''

''ఛ ఛ! నాకా అవసరమే లేదన్నా నా పేరు గాలిగానీ అసలు గాలికొట్టటం నాకు చేతకాదు.

అంకురార్పణా చేస్తూ ''ఏదన్నా! కాఫీ తాగుదాం!'' అని ఆహ్వానించాడు గాలి.

''ఇస్తానంటే వద్దనటం మా ఇంటా వంటా లేదుగా?'' అనుకుంటూ గాలి వెనక బయల్దేరాడు.

అలా నాలుగైదు రోజులపాటు క్రమంతప్ప కుండా నరసింహంని కలిశాడు గాలి. కలిసిన ప్రతిసారీ ఏదో స్టోరీ వినిపిస్తూ తన వెంట తిప్పు కుంటున్నాడు.

అవసరమున్నా లేకపోయినా చీటికీమాటికీ సిగరెట్ పెట్టెలకీ కాఫీలకీ వాటికీ వీటికీ ప్రతిదానికీ ఓ వందరూపాయల నోటు చొప్పున మార్చేస్తూ నరసింహం దృష్టిని ఆకర్షించాడు.

ఫ్రీగా వస్తే ఫినాయిలయినా తాగేసే గుణ మున్న నరసింహం గాలిని బాగా గౌరవిస్తున్నాడు.

ఓ రోజు ఉదయాన్నే ''అన్నా ఈ రోజు సిటీకి పోవాలన్నా! సరదాగా వెళ్ళొద్దామా?'' అన్నాడు గాలి.

ఖరీదైన స్నేహితుడు, ఖర్చుకి వెనకాడని వాడు పిలిస్తే కాదంటాడా నరసింహం? ''సరే పద'' అంటూ బయల్దేరాడు.

సాయంత్రం వరకూ సిటీలో తిరుగుతూ అవ సరం లేకపోయినా సిగరెట్ పెట్టెలు కొనేస్తూ వీలుంటే అయిదువందల నోట్లు, ఒక్కోచోట వంద నోట్లు మారుస్తున్నాడు గాలి.

అదంతా వింతగా చూస్తూ ఇక వుండబట్ట లేక అడిగేశాడు నరసింహం.

''గాలీ! ప్రతిదానికీ ఓ నోటు మారుస్తున్నావ్, అసలేం చేస్తుంటావ్?''

''అన్నా! నువ్వు సామాన్యుడివి కాదుసుమా? కనిపెట్టేశావ్. ఏదో చిన్న ఎక్స్ఛేంజి బిజినెస్సన్నా!''

''అంటే కాస్త వివరంగా చెప్పవయ్యా''

''భలేగా నటిస్తావన్నా! నాతోనే చెప్పించాలని కదూ? అబ్బో! మహా మేధావివన్నా! చూస్తుంటే త్వరలోనే ప్రపంచ మేధావుల సంఘానికి ప్రసిడెంటువైనా అవుతావు సుమా'' అంటూ గాలి కొడుతుంటే ఉబ్బితబ్బిబ్బై పోయాడు నరసింహం.

''అన్నా నీ దగ్గర దాపరికమెందుకు? నాది దొంగనోట్లు బిజినెస్. నిజంగా మీ వూరులో నాకు చుట్టాలు లేరు. ఇదిగో ఈ నోట్లు మార్చే పనిమీదే తిరుగుతుంటాను'' చెప్పాడు గాలి. నరసింహం దీర్ఘాలోచనలో పడ్డాడు.

అది గమనించిన గాలి మరికాస్త వివరించాడు. ''పది లక్షలు వుంటే చాలన్నా! అంతకంటే తక్కువైతే కుదరదు. మనం పదిలక్షలు వాళ్ళకిస్తే వాళ్ళు ముప్ఫై లక్షలు మనకిస్తారు. కొన్ని వందనోట్లూ, కొన్ని వెయ్యి నోట్లూ, కొన్ని అయిదొందల నోట్లూ, మనం వాటిని తెలివిగా మార్చుకోవాలి''

''అమ్మనీ లక్షకి మూడు లక్షలా? అదిసరే అసలా దొంగనోట్లు వాళ్ళే మార్చుకోవచ్చుగా?''

''అన్నో మంచి పాయింటే వదిలావ్. అసలు వాళ్ళు బయటికి కన్పించరు. నోట్లు ముద్రించటమే సరిపోతుంది వాళ్ళకి. పైగా దొరికితే జైలే. అందుకే నాలాంటి ఏజెంట్లని పెట్టుకుని చిల్లరగా మార్పిస్తారు. దానివల్ల ఏదైనా రిస్కుంటే అది ఏజెంట్లకే. లక్షలకి లక్షలు వాళ్ళే మార్చేసుకుంటే దొరికిపోరూ? దీనివల్ల మనమూ నాలుగురాళ్ళు వెనకేసుంటాం''

''అదా సంగతి? నవ్వు చాలా ఈజీగా ....''

''మనం కాస్త కాస్టలీగా కన్పించి బిల్డప్పిస్తే ఇదెంత పనన్నా? అంతెందుకు? అదిగో ఆ బ్యాంకుకెళ్ళి నువ్వైనా మార్చగలవు. ప్రయత్నించు'' అంటూ ఓ వెయ్యిరూపాయిల నోటు ఇచ్చాడు.

అయిదు నిముషాల్లో నరసింహం బ్యాంకుకెళ్ళి వెయ్యినోటు మార్చి తెచ్చాడు. ''మరి చూశావా? బ్యాంకులో కూడా అనుమానించరు''

''నిజమేనయ్యా! బాబ్బాబు...నాక్కూడా చిన్న అవకాశం ఇప్పించి పుణ్యం కట్టుకోవయ్యా''

''చంపేశావన్నా చెప్పానుగా పదిలక్షల లోపు పని జరగదు. పైగా కొత్తవాళ్ళని వాళ్ళు నమ్మరు. ఇదంతా నమ్మకం మీద నడిచే బిజినెస్సన్నా'' అంటూ బాగా నమ్మించాడు గాలి.

''బాబ్బాబు తప్పదు నీ ఋణం వుంచుకోను. కాస్త నువ్వుచెప్పి ఇప్పించవయ్యా'' బతిమాలాడు.

''సరే... ఏం చేస్తాం? స్నేహధర్మం... తప్పదు మరి. నిజానికి నిన్ను ఏ సెకండ్‌షో సినిమాకో పంపించి నేను వెళ్ళొద్దామనుకున్నాను. సరే పద''

అదంతా నిజమేనని నమ్మాడు నరసింహం. అసలవన్నీ అసలు సిసలు గవర్నమెంటు నోటులనీ, వాటిని ఎవరూ అనుమానించే ప్రసక్తే లేదనీ నరసింహం అనుకొనే అవకాశం గాలి ఇవ్వలేదు.

అర్ధరాత్రి దాటాక ఇద్దరూ ఓ నిర్జన ప్రదేశానికి వెళ్ళారు. మరో పది నిముషాల్లో ఇద్దరు వ్యక్తులు ఒక ఎయిర్ బ్యాగ్‌తో అక్కడికి వచ్చారు.

''నమస్తే అన్నా!'' అంటూ వాళ్ళని పలకరించాడు గాలి.

''నమస్తే! ఇతనెవరు?'' అన్నాడా వచ్చిన వ్యక్తి.

''మా వాడేలే అన్నా! చాలా నమ్మకస్తుడు'' అంటూ నరసింహంని వాళ్ళకి పరిచయం చేశాడు.

''నో నో! ఇక్కడ మొహమాటాలు పనికిరావు. ఈ విషయం బాస్‌కి తెలిస్తే చంపేస్తాడు. ఇంకెప్పుడూ కొత్త వాళ్ళని తీసుకురాకు''

''అది కాదన్నా ఇతను నాకు బాగా దగ్గరవాడు. లేకపోతే నేను తీసుకొస్తానా? పాపం. దెబ్బతిని వున్నాడు. కాస్త నువ్వు దయచూపాలన్నా. ఏదో నన్ను నమ్ముకున్నాడు. మన బిజినెస్‌లో చిన్న అవకాశం ఇప్పిద్దామని తీసుకొచ్చా''

''ఏయ్ నీకు పిచ్చెక్కిందా? ఓ యాభైలక్షలు సంపాదించగానే మతి చెడిందా? ఇదే నీకు లాస్ట్ వార్నింగ్'' అంటూ తను తెచ్చిన ఎయిర్ బ్యాగ్ గాలికిచ్చి గాలి తీసుకెళ్ళిన చిన్నబ్యాగ్‌ను తీసుకున్నాడు.

''సార్ కొంచెం చూడండి సార్'' నరసింహం బతిమాలాడు.

''అన్నా ఈ ఒక్కసారి నా మాట వినన్నా'' అంటూ గాలి కూడా నరసింహం కోసం అతని కాళ్ళు పట్టుకున్నాడు.

''సరే నీ మొహం చూసి ఒప్పుకుంటున్నా. సరిగ్గా నెలరోజులకి మళ్ళీ కలుద్దాం. బాస్‌తో నీకు ఫోన్ చెయ్యిస్తా. పదిలక్షలు తీసుకుని ఇతన్ని నీతో పాటు తీసుకురా. ఇక పోండి'' అంటూ వచ్చిన వాళ్ళు ఇద్దరూ చీకట్లో కలిసిపోయారు.

వాళ్ళటు వెళ్ళగానే ఒక మనిషి మరో వైపు నుండి వచ్చి గాలి దగ్గర్నుంచి ఎయిర్‌బాగ్‌ని తీసుకుని మరోవైపుగా వెళ్ళిపోయాడు.

''ఓర్నీ నీకు చాలా నెట్‌వర్కు వుందయ్యా'' అంటూ తెగ ఆశ్చర్యపడిపోయాడు నరసింహం.

నెలరోజుల్లో తనవీ, అత్తవారివీ ఆస్తులన్నీ ఇంటితో సహా అమ్మేసి సొమ్ముసిద్ధం చేశాడు నరసింహం.

ఓ రోజు అర్ధరాత్రి గాలి సారథ్యంలో డబ్బు సంచి తీసుకుని మరో నిర్జన ప్రదేశానికెళ్ళారు. మరో పదినిముషాల్లో ఎయిర్‌బ్యాగ్‌తో ఇద్దరు వ్యక్తులు వచ్చారు. తెగ ఆనందపడిపోయాడు నరసింహం.

''మొత్తం ఇరవై లక్షలేగా?'' అంటూ నరసింహం ఇచ్చిన బ్యాగ్ తీసుకున్నాడతను.

''లేదన్నా పదే. నాకు తర్వాత ఇస్తారటగా బాస్?''

''అబ్బా! చంపేశాడయ్యా బాసు. నీతో మాట్లాడినప్పుడు మనకింకా సరుకు రాలేదు. ఆ తర్వాత వచ్చింది తీరా సరుకు వచ్చాక తన హడావిడిలో నీకు చెప్పలేదనుకుంటా. సరే... ఒరేయ్ సగం తీసెయ్'' అంటూ ఆర్డరేశాడు పక్కవాడికి. అతని ఎయిర్ బ్యాగ్‌నుంచి సగం డబ్బు తీసే ప్రయత్నం చేస్తుండగా ఒక జీప్ వేగంగా వచ్చి ఆగింది.

''అమ్మో పోలీసులు రా అన్నా'' అంటూ గాలి చీకట్లోకి పరుగెత్తాడు. నరసింహం కంగారుగా ఎటో పరుగెత్తాడు. కాని గాలి కనిపించలేదు. నిజంగా వచ్చింది పోలీస్ జీప్ కాదనీ, ఇదంతా ''ఆపరేషన్ గాలి'' అనే పథకం ప్రకారం చేసిన మోసమనీ, ఆ రోజున తను నోరు జారింది ఈ గాలి భార్యని చూసేననీ, దాని ఫలితమో ఇదనీ నరసింహంకి ఎప్పటికీ తెలియదు.

★

